నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY , NOVEMBER 18, 2023
JOGULAMBA GADWALA
పేజీలు PAGES : 12



శాంతినగర్‌లో సిద్ధమవుతున్న సభావేదిక



# రేపే దళపతి రాక

- నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గులాబీ బాస్ కేసీఆర్ పర్యటన
- మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో..
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- జన సునామీని తలపించేలా మీటింగ్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- 22న మహబూబ్‌నగర్‌కు ప్రగతి ప్రదాత

9

గులాబీ దళపతి రాకతో ఉమ్మడి జిల్లా పరవశించనున్నది. నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. అధినాయకుడికి జేజేలు పలికేందుకు శ్రేణులు సన్నద్ధమవగా.. లక్షల సంఖ్యలో జనసమీకరణ, ఏర్పాట్లలో అభ్యర్థులు, నాయకులు నిమగ్నమయ్యారు. జననేతకు నీరాజనం పలికేందుకుగానూ జన సునామీని నాలుగు సెగ్మెంట్లకు తీసుకురానున్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్ అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. పోలింగ్‌కు ఇంకా 12 రోజుల సమయం మాత్రమే ఉండడంతో కనీవినీ ఎరుగని రీతిలో పర్యటనను సక్సెస్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా 22న పాలమూరుకు సీఎం కేసీఆర్ రానున్నారు. అన్ని పార్టీల ముఖ్య నాయకుల పర్యటనతో రాజకీయం వేడెక్కింది. ఈ తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకున్నది.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



గట్టు: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే..

- అధికారం సంగతి దేవుడెరుగు.. సీఎం సీటు కోసం తండ్లాట
- సంక్షేమం, అభివృద్ధిలో బీఆర్‌ఎస్‌కు సాటిలేదు
- ఎవరిని ఆదరించాలో ప్రజలకు తెలుసు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

12



మెన్నిపాడులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

## బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

12



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో సభ నిర్వహణకు కొనసాగుతున్న ఏర్పాట్లు

## ప్రగతికి అడ్డా అలంపూర్ గడ్డ

వివరాలు 5లో..

- రూ.786 కోట్లతో తుమ్మిళ్ల ప్రాజెక్టుకు శ్రీకారం
- 25 వేల ఎకరాల నుంచి 55 వేల ఎకరాలకు జలాలు
- రూ.13.50కోట్లతో ఆర్డీఎస్ కాల్వలో పూడికతీత
- ఇరిగేషన్ కోసం రూ.384 కోట్లు మంజూరు
- అయిజ బల్దియాలో రూ.44.80 కోట్లతో అభివృద్ధి
- రూ.3.60 కోట్లతో 18 హెల్త్ సబ్‌సెంటర్ల ఏర్పాటు
- పల్లెప్రగతిలో జాతీయ స్థాయిలో మెరిసిన మాన్‌దొడ్డి
- ఇచ్చిన హామీలు నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం

అలంపూర్ వ్యూ





అయిజ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్

అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన అలంపూర్ గడ్డ.. తెలంగాణలో ప్రగతికి అడ్డాగా మారింది. రూ.786 కోట్లతో తుంగభద్ర నదీ తీరంలో రాజోళి మండలం తుమ్మిళ్ల వద్ద ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 25 వేల ఎకరాలకు సాగునీరు అందగా.. 55 వేల ఎకరాలకు పెంచేలా, రూ.13.50కోట్లతో ఆర్డీఎస్ కాల్వ పూడికతీత పనులు జరుగుతున్నాయి. ఇరిగేషన్ కోసం రూ.384 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అలాగే అలంపూర్ చౌరస్తాలో రూ.21 కోట్లతో వంద పడకల, అయిజలో రూ.80 లక్షలతో 30 పడకల దవాఖానను ఆధునీకరించారు. డయాలసిస్ కేంద్రానికి రూ.60 లక్షలు, 18 హెల్త్ సబ్‌సెంటర్ల ఏర్పాటుకు 3.60కోట్లు కేటాయించారు. అలంపూర్, వడ్డేపల్లి, అయిజ మున్సిపాలిటీలకు రూ.10 కోట్ల చొప్పన మంజూరు చేయగా సెంట్రల్, డివైడర్ కంలైటింగ్, డ్రైనేజీ, సీసీ చేపట్టారు. పల్లెప్రగతితో మాన్‌దొడ్డి పంచాయతీ జాతీయ స్థాయిలో మెరిసి అవార్డు అందుకున్నది. ఇన్ని మంచి పనులు చేసిన సీఎం కేసీఆర్ ఆదివారం అలంపూర్‌లో

*- అలంపూర్, నవంబర్ 17*